మిత్రులారా !

మతం మత్తుమందు అన్నాడు మార్క్స్. కాబట్టే ఆయా మతాలను అనుసరిస్తున్న మతస్తులు ఆయా మత గ్రంథాల్లో ఎన్ని లొసుగులు, ఎన్ని దోషాలు ఉన్నా వాటిని కించిత్తు కూడా పట్టించుకోకుండానే, ఏమాత్రం ప్రశ్నించకుండానే నెత్తికెక్కించుకుంటున్నారు. వాటిల్లో తప్పుడు నీతి సూత్రాలు ఉన్నా, తప్పుడు సామాజిక నియమాలు, తప్పుడు సాంఘిక కట్టుబాట్లు, అనాగరిక, దుష్ట, తిరోగమన రాజకీయ బోధలు ఉన్నా వాటన్నిటిని యథాతథంగా స్వీకరించి ఆయా మతాలు నిర్దేశిస్తున్న నిర్దుష్ట మార్గాల్లో నిస్సిగ్గుగా ప్రయాణిస్తున్నారంటే, ఆ మత్తుమందు ఎంత శక్తివంతమైనదో కదా! దాని ప్రభావం నుండి బయటపడటానికి ప్రజలు ఎప్పటికప్పుడు చైతన్యాన్ని పొందుతూనే ఉండాలి! ఆయా మత గ్రంథాలు, ఆయా వెనుకటి కాలాలలో ఆయా దేశాలలో ఉన్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను ప్రతిబింబిస్తూ వ్రాయబడ్డాయి. కాలక్రమేణా వాటియందు విశ్వాసం సడలకుండా ఉండేందుకు తదనుగుణమైన మార్పులు, చేర్పులు చేయబడ్డాయి. కనుక మతస్తులు వేటిని పాటించాలి? అవి ఈనాటికి ససేమిరా పనికిరావు.

తమకు ఇబ్బంది అయిన వాటిల్ని విడిచిపెట్టి ఇబ్బంది లేనివాటిల్ని ఆడంబరంగా ఆచరిస్తున్నారు. ఈవిధంగా మతస్తులు తమ విశ్వాసాన్ని పలుచన చేసుకొంటున్నారు. విశ్వాసం విషయంలో తమకు తామే మోసం చేసుకుంటున్నారు. వారు ద్వంద్వ జీవిత విధానాన్ని గుడుపుతున్నారు. ఒక ప్రక్కన మత విశ్వాసాలను పట్టుకు వ్రేలాడుతున్నారు. మరో ప్రక్క హేతువాదం, శాస్త్రీయ విజ్ఞానం అందించిన సుమధుర జీవన ఫలాలను అనుభవిస్తున్నారు. వారు అటుప్రక్క పూర్తిగా వారి మతగ్రంథం ప్రకారమూ నడుచుకోలేకపోతున్నారు. దాన్ని పూర్తిగా విడవనూ విడవటం లేదు. ఇటుప్రక్క పూర్తిగా హేతబద్ధ జీవనాన్ని సాగించలేక పోతున్నారు. ఒకవైపు నిత్యజీవితంలో ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలు ప్రసాదించిన సర్వసౌలభ్యాలను అనుభవిస్తూనే, మరోవైపు మూఢనమ్మకాల కాలవాలమైన మతాచారాలను అన్ని సందర్భాలలోనూ పాటిస్తూనే ఉన్నారు. ఏమైనప్పటికీ, ఆధునిక మానవుడు మతం పట్టునుంచి ఇప్పటికే సగం బైటపడ్డాడు. రానున్నకాలంలో మత విశ్వాసాలను మరింతగా వదలి పెడ్తాడనేది తథ్యం! ఆ దిశలో హేతువాద ప్రచారం జరగాలి.

Dare enough to think wise (తెలివిగా ఆలోచించటానికి ధైర్యం చెయ్యి) అన్నారు. తెలివిగా ఆలోచించటానికి ప్రతిబంధకాలైన మూఢనమ్మకాల్ని ఛేదించుకొని బయటపడాలి. మేధావులు మత విశ్వాసాలను చీల్చి చెండాడాలి. ప్రజల్ని హేతువాద భావాల్తో చైతన్యవంతుల్ని చెయ్యాలి. ప్రజల్లో మతం పట్ల నమ్మకం పోతే, సమాజంలో నైతిక విలువలు పతనమౌతాయి అనే వాళ్ళు కొందరు ఉన్నారు. అది వాస్తవ విరుద్ధం. మత విశ్వాసాల ఆధారంగా ఉన్నవి అనుకుంటున్న నైతిక విలువలు వట్టి దొంగ నైతిక విలువలు (Pseudo Moral Values). నిత్యం మనం ఎంతమందిని చూడడం లేదు, లేచిన దగ్గర నుండి చేసేది మోసం, దగా, అవినీతి, అక్రమార్జన, తప్పుడు నడత, తప్పుడు బ్రతుకులు సాగిస్తున్న వాళ్లని! (వీళ్లల్లో పిల్లికి బిచ్చం పెట్టని పిసినారులూ ఉంటారు, పేరు కోసం గొప్ప గొప్ప దాన ధర్మాలు చేసే దాతలూ ఉంటారు) ఇన్ని చేసినప్పటికీ మళ్ళీ వాళ్ళు గొప్ప భక్తులు! కాబట్టి, మత విశ్వాసాలు మనుషుల్ని నైతిక విలువలకు కట్టుబడేలా ఉంచలేవు. పైపెచ్చు ఇవి వాటిని పలుచన చేస్తాయని గ్రహించాలి. మనిషి మీద మనిషికి లేదా, తన మీద తనకు నమ్మకం (Self Confidence) కల్గినప్పుడు మతం పోతుంది. మతం పోయినప్పుడే మనిషి నిజమైన నైతిక విలువలకు కట్టుబడి ఉంటాడు.

అసంఖ్యాక ప్రజలు కూడు, గూడు, గుడ్డలతో సలక్షణమైన జీవితం గడిపే పరిస్థితి రావాలంటే ఒక సాంస్కృతిక విప్లవం, ఒక భావ విప్లవం రావాలి. అతీత మానవశక్తులపై ఆధారపడటం మానేసి మానవ శక్తిని విశ్వసించడం జరగాలి. అంటే ప్రజలు భౌతికవాదులు కావాలి. 'పరమాత్మను' వదలి 'పదార్థాన్ని' నమ్మాలి. ఆ తర్వాత దశలో గతితార్కిక భౌతికవాదులుగా పరిణామం చెందాలి. ఈ స్రవంతిలో నిర్వహించబడుతున్న **సదస్సులో** పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.

---

"సరైన ప్రశ్నకు తప్పుడు సమాధానమే మతం" – కార్ల్‌మార్క్స్

సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మా బొరుసు వంటివి ! – చార్వాక రామకృష్ణ




నాస్తిక సమాజం జాతీయ పూర్వ అధ్యక్షులు కె. అయ్యన్న యాదిలో......

# సైన్స్ - మూఢ విశ్వాసాలపై 'సదస్సు'

**ది. 09-11-2025 ఆదివారం ఉ॥ 10 గం.ల నుండి సా॥ 4 గం.ల వరకు**

**వేదిక : TNGO's కార్యాలయం, తెలంగాణ చౌరస్తా,**

**మహబూబ్‌నగర్, తెలంగాణ**

| | | |
|---|---|---|
| ఆహ్వానం | : | **డి. రవికుమార్**, నాస్తిక సమాజం |
| అధ్యక్షులు | : | **చింతక్రింది జనార్ధన్**, నాస్తిక సమాజం |
| అయ్యన్న యాదిలో స్మారకోపన్యాసం | : | **పి. చెన్నయ్య**, బహుజన టీచర్స్ ఫెడరేషన్ |
| ఉపన్యాసకులు | : | **డా॥ కె. జయకుమార్**, ప్రముఖ విద్యావేత్త |
| *అంశం* | *:* | *శాస్త్రీయ దృక్పథం* |

వివిధ ప్రగతిశీల ప్రజా సంఘాల, సంస్థల బాధ్యుల సందేశాలు

**భోజన విరామం**

| | | |
|---|---|---|
| ఆహ్వానం | : | **డి. హెచ్. జి. పోలప్ప**, నాస్తిక సమాజం |
| అధ్యక్షులు | : | **ఎ. భాస్కర్**, నాస్తిక సమాజం |
| ఉపన్యాసకులు | : | **అంబటి నాగయ్య**, తెలంగాణ విద్యావంతుల వేదిక. |
| *అంశం* | *:* | *మతము - చరిత్ర* |

వివిధ ప్రగతిశీల ప్రజా సంఘాల, సంస్థల బాధ్యుల సందేశాలు

ప్రజా కళామండలి, ప్రజా నాట్యమండలి కళాకారులు కె. పద్మావతి, శ్యామల మరియు జక్కా గోపాల్ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు కలవు.

**నాస్తిక సమాజం సవాల్ !**

**దేవుడు, మహిమలు శాస్త్రీయంగా నిరూపించండి !**

**పది లక్షల రూపాయలు బహుమతి పొందండి !!**

**బహిరంగ వేదికపై ఉమ్మడి చర్చకు సంప్రదించండి :**

ఇట్లు

**నాస్తిక సమాజం, బహుజన టీచర్స్ ఫెడరేషన్**

మైత్రి యాదయ్య, 9866647777, డి. లక్ష్మణస్వామి-9440072749, జనార్ధన్-9000477851, రవికుమార్-8309725234, పి. చెన్నయ్య-9573801480, ఎ. భాస్కర్-9494886152.